

మంగళవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారులతో సమీక్ష జరిపిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (ప్రభాతవార్త ప్రతినిధి- గుంటూరు)

గుంటూరు వార్త



# ప్రజారోగ్యానికి సిఎం జగన్ పెద్దపీట

గుంటూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: 'నాడు-నేడు' ద్వారా ప్రభుత్వ వైద్యశాలలను ఆధునీకరించి ప్రాథమిక వైద్యసేవలను బలోపేతం చేసి పేదలకుమరింత చేరువ చేసేందుకు సిఎం జగన్‌మోహన్‌ఎడ్డి ముందడుగు వేస్తున్నారని రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ, మరియు వైద్యవిద్యశాఖ మంత్రి విడదల రజనీ అన్నారు. మంగళవారం స్థానిక బృందావన్ గార్డెన్స్, సంజయ్ గాంధీ కాలనీల్లో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఆధునిక

## -మంత్రి విడదల రజనీ

వైద్యపరికరాలను , మందులను, బెడ్‌లను పరిశీలించారు.. అనంతరం మంత్రి మాట్లాడుతూ,ఒక్కొక్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను రూ.80 లక్షల వ్యయంతో అత్యాధునిక వైద్యపరికరాలతో ప్రజలకు వైద్యసేవలు అందించే నిమిత్తం ప్రారంభించటం జరిగిందన్నారు. సిఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా యూపీహెచ్సీ, పిహెచ్సీల పునరుద్ధరణకు గత మూడేళ్లలో రూ.16వేల కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు. ఏటా బడ్జెట్‌లో రూ.13 వేల కోట్లుకేటాయిస్తూ బలోపేతం చేస్తున్నారన్నారు.. రానున్న కాలంలో సామాన్యులకు సులువుగా, అందుబాటులో



వైద్యాన్ని చేర్చాలనే ఉద్దేశ్యంతో సిఎం జగన్ అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. అలాగే ఫ్యామిలీ డాక్టర్‌కాన్సెప్ట్ ద్వారా వైద్యాన్ని మరింత సులభతరం చేయటం జరుగుతోందన్నారు.. డిజిటలైజేషన్ ద్వారా ప్రతి రోగియొక్క మెడికల్ ట్రాన్‌ను మెయింటెన్ చేయనున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీలో 2446 చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, రానున్న రోజుల్లో వీటిని 3200 వరకు పెంచనున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సుమయా ఖాన్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## లోకేష్‌ను కలిసిన 'యరపతినేని'

పిడుగురాళ్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈసందర్భంగా ఇటీవల లోకేష్ పర్యటన తర్వాత పల్నాడులో జరిగిన

**పల్నాడులో రాజకీయపరిస్థితిపై నివేదిక : 'పల్లె పిలుస్తోంది'తో ప్రజాసమస్యలు పరిష్కరించాలని లోకేష్ సూచన**

సంఘటను యరపతినేని లోకేష్‌కు వివరించారు.. ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం పట్ల ప్రజావ్యతిరేకత ఉందని ఆయన తెలిపారు.. తెదేపా నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులపట్ల పెద్దఎత్తున ప్రజల్లో చర్చ జరుగుతోందన్నారు. కార్యకర్తలు కూడ మనోధైర్యంతో ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నారని వివరించారు.. అదేవిధంగా ఐ-టిడిపి, తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్, కార్యకర్తలు పార్టీ సభ్యత్వాలను ముమ్మరం చేశారని తెలిపారు. అనంతరం లోకేష్ స్పందిస్తూ గురజాల నియోజకవర్గంలో పల్లె పిలుస్తోంది కార్యక్రమానికి కూడ చాలా మంచి నివేదికలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అత్యంత చేరువగా ఉండి పర్యటించి ప్రజాసమస్యలను తెలుసుకుని వాటి పరిష్కరించాలని భావించటం మంచి విషయం అని అన్నారు. పల్లె పిలుస్తోంది కార్యక్రమాన్నికూడ కొనసాగించాలని అన్నారు.. పార్టీ సభ్యత్వ నమోదు తీరుపై ఆయన సంతోషం వ్యక్తంచేశారని, కార్యకర్తలకు అన్నివిధాలా అండదండగా ఉండాలని అన్నారు.

## 'అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు'



గుంటూరు, సెప్టెంబరు 6, ప్రభాతవార్తః ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకొంటామని పొన్నూరు ఏడీఏ తిరుమలాదేవి అన్నారు. గుంటూరు మండలం జొన్నలగడ్డలోని ఎరువులు, ఫెర్టిలైజర్ దుకాణాలను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలను పరిశీలించారు. ఈ పాస్ సేల్స్ యంత్రంతో స్టాక్‌ను సరిచూశారు. రాఘవేంద్ర ఎంటర్ ప్రైజెస్ దుకాణంలో ఒ ఫామ్స్ లైసెన్స్‌కు జరపరచకుండా కాంప్లెక్స్ ఎరువు బస్తాలు 30 ఉన్నట్లు గుర్తించారు. వాటిని విక్రయించరాదని ఆదేశించారు. కార ్యక్రమంలో గుంటూరు ఏడీఏ గోళాకారం శ్రీనివాసరావు, ఏవోలు ఇంగిలాల సుబ్రహ్మణ్యం, బొల్లా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు డ్రిప్ మరియు స్ప్రింకర్లు పంపిణీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

## యార్డుకు 37వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 37,679 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 35,511 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 5,135 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.11,000నుంచి 26,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.16,500నుంచి 25,000 వరకు, 273 నంబర్ రకం రూ.12,300 నుంచి రూ.23,000 వరకు, 341 నంబర్ రకం రూ.7,000 నుంచి 26,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.24,000వరకు, బాడిగ రూ.15,000 నుంచి 27,000వరకు,తాలురకం రూ.4,000 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

## జిజిహెచ్ అభివృద్ధిలో జింఖానా వైద్యుల పాత్ర కీలకం

గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రి అభివృద్ధిలో గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో చదువుకొని ఉత్తర అమెరికాలో స్థిరపడిన పూర్వ (జింఖానా)



విద్యార్థుల పాత్ర కీలకమని నాట్కో ట్రస్టు వైస్ చైర్మన్ నన్నపనేని సదాశివరావు పేర్కొన్నారు.అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని డల్లాస్‌లో ఈనెల 3,4,5 తేదీల్లో జరిగింన జింఖాన 17వ యూనియన్ సమావేశం జరిగింది.నాట్కో ట్రస్టు ప్రతినిధి,నాట్కో ఫార్మా వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివరావు మాట్లాడుతూ 40సంవత్సరాల క్రితం గుంటూరు మెడికల్ కలాశాల్లో చదువుకొని అమెరికాలో స్థిరపడిన ప్రవాసాంధ్ర వైద్యులు తాము చదివిన కళాశాలపై ఉన్న అనుబంధంతో కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్న తీరును కొనియాడారు.గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో నాట్కో ట్రస్టు ఏర్పాటుచేసిన నాట్కో క్యాన్సర్ సెంటర్ చేస్తున్న సేవలను పవర్ పాయింట్ ప్రజంటేషన ద్వారా ఆయన వివరించారు.రోగులకు ఉచితంగా మందులను అందించడం తెలుసుకున్న జింకాన సభ్యులు నాట్కో ట్రస్టు సేవలను అక్కడి వైద్యులు అభినందించారు.అనంతరం సదాశివరావును వారు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి,డాక్టర్ త్రిపురనేని రవికుమార్,డాక్టర్ బాబుల్‌రెడ్డి,డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం ఫిజియోరన్ ప్రారంభం

మంగళగిరి సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : "అంతర్జాతీయ ఫిజియోధెరఫీ డే" సందర్భంగా ఎస్ఆర్ఎం ఫిజియోథెరఫీ కళాశాల (చెన్నై) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రతిష్టాత్మక ఫిజియో రన్ ప్రారంభమైంది.ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి జ్యోతిని వెలిగించగా,వైస్ చాన్సలర్ ఆచార్య సాంబశివరావు జెండాను ఊపి రన్ ను

**--జ్యోతి ప్రజ్వలన చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్**
**--మొత్తం 487కిమీ ఓవర్‌నైట్ నాన్‌స్టాప్ రిలే రన్**



ఫిజియో రన్ జ్యోతిప్రజ్వలన చేసిన హేమచంద్రారెడ్డి



జెండా ఊపి రన్‌ను ప్రారంభించిన విసి సాంబశివరావు

వివరాలు మెయిన్‌లో

ప్రారంభించారు.సరిగ్గా ఉదయం 7.30గంటలకు ఏపి ఎస్ఆర్ఎం నుంచి ప్రారంభమైన ఈ పరుగు 8వ తేది ఉదయం 11గంటలకు చెన్నై ఎస్ఆర్ఎం క్యాంపస్ చేరుకుంటుంది.

### బ్యాలెన్స్ చూడమని ఏటీఎం కార్డు ఇస్తే..

## నగదు డ్రా చేసుకుని పరారీ

గుంటూరు క్రైం, సెప్టెంబరు 6, ప్రభాతవార్తః ఆమె పేరు లక్ష్మి. పెద్దగా చదువుకోలేదు. బ్రాడీపేట 10వ లైనులోని అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ భర్తతో కలసి ఉంటుంది. ఈనెల ఒకటో తేదీన తన ఖాతాలో ఎంత డబ్బులు ఉన్నాయో తెసుకొని వాటిలో కొంత మొత్తం అవసరానికి తీసుకువద్దామని 2/14లోని ఏటీఎం వద్దకు వెళ్లింది. డబ్బులు ఎలా తీసుకోవాలో పాపం ఆమెకు అర్థం కాలేదు. అదే సమయంలో అక్కడ ఉన్న ఒక వ్యక్తికి తన వద్ద ఉన్న ఏటీఎం కార్డు ఇచ్చింది. ఖాతాలో ఎంత మొత్తం ఉందోచూసి చెప్పమని కోరింది. ఇలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తున్న ఆ వ్యక్తి వెంటనే ఆమె నుంచి కార్డు తీసుకొని పిన్ నెంబరు అడిగి నగదు ఎంత ఉందో గమనించారు.ఆమెకు అనుమానం రాకుండా అదే తరహాలో ఉండే నకిలీ ఏటీఎం కార్డు ఆమె చేతికి ఇచ్చి అక్కడ నుంచి అదృశ్యమైనాడు. కొద్ది సేపటికి ఆమె అకౌంట్ నుంచి రూ.40వేలు విత్ డ్రా అయినట్లు తెలుసుకొని కన్నీటి పర్యంతమైనది. సంఘటనపై పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ రాజశేఖరెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై ఏక్‌నాథ్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు.

## ఉపాధ్యాయులకు ఘన సత్కారం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికగా గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ సభ జరిగింది.సభకు ముఖ్యఅతిధిగా విశ్రాంత





ప్రధానాచార్యులు,రచయిత డాక్టర్ బీరం సుందరరావు,ఆత్మీయ అతిధిగా నిఘంటు నిర్మాత పెద్ది సాంబశివరావు పాల్గొన్నారు. గౌరవాధ్యక్షులు, సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ నూతలపాటి తిరుపతయ్య సభకు అధ్యక్షత వహించారు.తొలుత కార్యక్ర మాలను ఆలయ పాలకమండి అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ముందుగా నిర్వహించిన శ్రీ సాయిమంజీరా కూచిపూడి ఆర్ట్ అకాడమీ వారి కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది.ఈ సందర్భంగా విశ్రాంత డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువాలజీ,ఎఎన్‌యు ప్రొఫెసర్ వజ్జి రంగారావు,విశ్రాంత లెక ్చరర్ ఏ.వి.నాగేంద్రసాయి,అరికెపూడి ప్రభాకర్‌రావు,మాదాల పద్మావతి లను అతిధులు,సంస్థ వారు ఘనంగా సత్కరించి పురస్కార ప్రధానం చేశారు.ముఖ్యఅతిధి మాట్లాడుతూ భావిపౌరులను తీరి ్చదిద్దుతున్న ఉపాధ్యాయులకు ఎంతచేసిన అది తక్కువేనన్నారు.అజ్ఞానాన్ని తొలగించి,విజ్ఞానాన్ని పంచి,క్రమశిక్షణ అలవర్చి జీవితాన్ని నడిపించే గురువులకు సేవచేయడం అత ్యంత విశేషం అన్నారు.డాక్టర్ చిట్టినేని కోటేశ్వరరావు సభా నిర్వహణ,సంస్థ కన్వీనర్ గుళ్ళపల్లి రాఘవేం ద్రరావు వందన సమర్పణ చేశారు.

## క్షేత్రస్థాయిలో పర్యటనలు తప్పనిసరి

చిలకలూరిపేట, సెపె ్టంబరు6,ప్రభాతవార్త: జిల్లా వైద్యఅధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరిగా చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. మంగళగిరి వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్నచోట వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిస్థితిని గమనిస్తూ అవసరమైనచోట్ల వైద్యశిభిరాలు ఎర్పాటు చేయాలన్నారు. డేంగీ, మలేరియా వ్యాధి నిర్దారణ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఎదికా వాలన్నా చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉన్నదని, ముఖ్యమంత్రి వేలకోట్ల రూపాయిలు వైద్య ఆరోగ్యశాఖ కోసం ఖర్చుచేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అన్ని విషజ్వరాలను ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స అందేలా ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. డేంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యాతో పాటు కలరా, డయేరియా వంటి రోగాల నివారణకోసం కావలసిన మందులు అన్ని ప్రభుత్వ



**అధికారులకు మంత్రి రజనీ ఆదేశం**

ఆసుపత్రిలో సరిపడా సిద్దంగా ఉన్నాయిన తెలిపారు. జిల్లాలలో డియంహెచ్ఒలు, డిసిహెచ్ఒలు తప్పనిసరిగా గ్రామాలు, పట్టణాలకు వెళ్లాలని, క్షేత్రస్థాయిలో వాస్తవలు తెలుసుకోవాలని ఆదేశించారు. పర్యటనలు పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫ్రైడే డ్రేడే కార్యక్రమాని ్న మరింత చిత్తశుద్దితో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి యంటి కృష్ణబాబు, ఆరోగ్యశ్రీ సిఇఒ హరీం ద్ర ప్రసాద్, ఎపియంయస్ఐడిసి యండి మురళీధరరెడ్డి, ఎపివివిపి కమీషనర్ వినోద్‌కుమార్, కుటుంబసంక్షేమశాఖ కన్వీనర్ యన్‌హెచ్‌యండి నివాస్, డియంఒ రాఘవేంద్రరావు, డిహెచ్ డాక్టర్ వి రామిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు పేటకు లోకేష్ రాక

చిలకలూరిపేట, సెప్టెంబరు6,ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోకి బుధవారం ఉదయం 9గంటల సమయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌బాబు రానున్నారని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాద్యక్షుడు ప్రతి్తపాటి పుల్లారావు తెలిపారు. కావలి నియోజకవర్గం ముసునూరు గ్రామంలో వైసిపి నేతల వేదింపులతో ఆత్మహత్యచేసుకున్న దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ కుటుంబసభ్యులను పరామర్శించి, నివాళులు అర్పించటానికి వెళుతున్న నారా లోకేష్ కొద్దిసేపు చిలకలూరిపేట పట్టణంలో ఆగి స్దానిక నాయకులు, కార్యకర్తలతో మాట్లాడతారని ప్రత్తిపాటి తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నారాలోకేష్‌కు స్వాగతం పలకాలని నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు మంగళవారం తెలిపారు. పార్టీ కార్యకర్తలందరూ ఉదయం 8గంటలకు ప్రత్తిపాటి నివాసం వద్దకు చేరుకోవాలని సదాశివరావు కోరారు.

ప్రభాత వార్త

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాచర్ల, మాచర్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల టౌన్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి, సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్, పత్తిపాడు టౌన్, పెదకూరపాడు

దుగ్గిరాల, నిజాంపట్నం, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

**'వార్త' యూనిట్ కార్యాలయము**

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్ : 98481 71767

# కెమెరాల దొంగతనం కేసును చెదించిన చీరాల రూరల్ పోలీసులు

## -రూ.12లక్షలు విలువైన కెమెరాలు,కారు,2 సెల్‌పోన్లు స్వాదీనం

**బాపట్ల, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** చీరాల పట్టణంలో ఇటీవల జరిగిన కెమెరాల దొంగతనం కేసులో ముద్దాయని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.12లక్షల విలువైన కెమెరాలను,రెండు సెల్‌పోన్లు,కారును స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం


సమావేశంలోమాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నిర్వహించిన విలేకరుల సమావేశంలో కెమెరా దొంగను అరెస్టు చూపించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీవకుల్ జిందాల్ మాట్లాడుతూ కెమెరాలను అద్దెకు ఇచ్చే షాపులోపనిచేస్తున్న గుంటూరు కు చెందిన షేక్ సుభాని కి నిందితుడు కృష్ణాజిల్లా కంకిపాడుకు చెందిన దారాపాల్ విజయ్‌రాజ్ కెమెరాలను అద్దెకు కావాలని ఫోన్‌చేసి చీరాల మండలం ఒడరేవు వద్ద తనకు ప్రి వెడ్డింగ్ ఫూట్ ఉందని నమ్మించి ఒడరేవు వద్దకు తీసుకువెళ్లి తనను కారు నుంచి దించి కెమెరాలతో పరారయ్యాడని ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ జరిపించి నిందితుడ్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.తనను కారు నుంచి దించి వేసి నప్పటి నుంచి ముద్దాయి ఫోన స్విచ్ అప్ చేసి ఉందని తెలిపాడన్నారు.ఈ మేరకు చీరాల ఎస్‌డిపివో సూచనల మేరకు చీరాల రూరల్ పోలీసులు దర్యాప్తు చేసి సాంకేతికపరి జ్ఞానంతో ముద్దాయిని గుర్తించారన్నారు.ముద్దాయిని చీరాల బస్‌స్టాండ్ వద్ద అదుపులోకి తీసుకుని ఆతని వద్దనుంచి కారు.రెండు సెల్‌పోన్‌లు,రూ.12లక్ష విలువైన కెమెరానలు స్వాదీనం చేసుకోవడంజరిగిందని ఆయన తెలిపారు.ఈకేసులో ఉత్తమ ప్రతిభ కనపర్చి దొంగతనం కేసును చేధించిన సిబ్బందిని ఆయనప్రత్యేకంగా అభినందించారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వేగేశన

**బాపట్ల, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** వినాయకుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సంతోషాలతో ఉండాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అనా న్నరు. మండల,పట్టణ ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన పలు మందిరాల్లో మంగళవారం వేగేశన నరేంద్రవర్మ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా


వినాయకుని మండపాల్లో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

ఆయన మట్లాడుతూ వినాయకులని చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానన్నారు. మండల పరిదిలో పిన్నిబోయిన వారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ సెంటర్ వద్ద,బేతపూడి గ్రామంలో కృషి యూనియన్ అద్వర్యంలో,పట్టణంలోని రైలుపేట లో ఐక్యత యూనియన్ అద్వార్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు అనంతరం నిర్వహాకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో అయా మండపాల కమిటి సభ్యులు,తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసి పరిశ్రమల్లో ఉపాధి రంగాలపై అవగాహన కల్పించాలి

**బాపట్ల, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసి పరిశ్రమల్లో ఉపాధి రంగాలపై అవగాహన కల్పించాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు.స్థానిక కలెక్టరెట్ స్పందన సమావేశపు మందిరంలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ శిక్షణలపై వివిధశాఖల అధికారులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు మట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో భాగంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 23 డిగ్రీ కళాశాలల్లో 5,155 మంది డిగ్రీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు.ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నైపుణ్య శిక్షణలు ఇవ్వాలన్నారు. ఈ నెల 11వ తేది నాటికి వెబ్ పోర్టల్లో విద్యార్థుల పేర్లు నమోదు చేయాలన్నారు. ఇంటర్ షిప్ కార్యక్రమానికి 13వ తేదిలోగా విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చెపట్టాలన్నారు. రెండు నెలల ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి అసక్తి చూపే రంగాలకు అయా విద్యార్థులను 15వ తేదిలోగా మ్యాపింగ్ చేయాలన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యనభ్యసించే విద్యార్థులకు ఎనిమిది నెలల పాటు ఇంటర్ షిప్ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం మార్గదర్శకాలుజారీ చేసిందన్నారు.


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు

జిల్లాలో 18 అక్వా పరిశ్రమలు,ఆరు నర్సరీలు,62 షేడ్నెట్లు,90 రైస్ మిల్లులు,ఉపాధిహామీ పనుల పరిశీలన,242 బ్యాంకు బ్రాంచ్‌లు,వివిధ రంగాలలో ఇంటర్న్‌షిప్ ఇవ్వడానికి అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.విద్యార్థుల అర్హత,ఆసక్తి, చూపే రంగాలలో నైపుణ్య శిక్షణలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తు చక్కగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడేలా ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ఉండాలన్నారు.విద్యార్థులల్లో నైపుణ్యాలు తక్కువగా ఉండడంతోనే రాష్ట్ర ప్రభుత్వం బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.అయా శాఖలఅధికారులు సహాకరించి పరిశ్రమ రంగాలలో ఉపాధిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నైపుణ్యాలకు మెరుగులు దిద్దాలన్నారు. అధికారులు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికతోముందుకు సాగాలని ఆయన పలుసూచనలు చేశారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కరుణ,.పరిశ్రమల శాఖ జిఎమ్ మదన్మోహాన్,ఎల్‌డిఎం డి.ప్రేమకుమార్,డిఆర్‌డిఎ సిడి అర్జునరావు,మత్స్యశాఖ అధికారి సురేష్,పశు సంవదర్దకశాఖ అధికారి హానుమంతరావు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి సిఎం

**కర్లపాలెం,, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** మహిళాఅభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్నారని జిల్లా ప్రాజెక్ట డైరెక్టర్ బొంతు అర్జునరావు అన్నారు.మండల సమైఖ్య అధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పై మంగళవారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అన్నా రు. వైఎస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ, అమ్మవడి, వైఎస్ఆర్ చేయూత,తో పాటు మహిళా ఆర్థిక మెరుగుదల కోసం రూ.20లక్షల రూపాయల రుణాలు అందించటమే కాకుండా



మహిళలను వ్యాపార,ఉత్పత్తి రంగంలో రాణించటం కోసం వారి తరుపున మల్టి మిలియనీర్ కంపెనీలయిన రిలయన్స్ ప్రోక్టల్ ,గంపుల్,హెచ్‌సిఎల్ కంపేనీలతో ఒప్పందం చేసుకోవడం ద్వారా మహిళలను లక్షాధి కారులు చేయడంతో వారకున్న మక్కువకు నిదర్శనమన్నారు.సంఘ సభ్యులు గడప గడపకు కార్యక్రమంలో తాము పొందిన లబ్ధిని గుర్తు చేసుకోవలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి పొందే విధంగా చూసే బాద్యత గ్రామ సంఘాలదే నన్నారు. ఎంపిపి యారం వనజ మాట్లాడుతూ ప్రభుత్వం చెపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో మహిళకుపెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి కి మహిళలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. మహిళా వ్యాపారస్తుల కోసం మహిళా మార్టులు పెట్టినట్లయితే తక్కువ ధరకు నాణ్యమైన సరుకులు అందించటంతో పాటు మహిళల జీవనోపాదులు మెరుగు పరిచే అవకాశం ఉంటుందన్నారు.కర్లపాలెంలో అసరా 1077 సంఘాలకు రూ.39 కోట్ల రూపాయలు,సున్నా వడ్డి పథకం కింద రూ.6కోట్లు రావడం సంతోకరమన్నారు. ప్రతిసంక్షేమ పదకాన్ని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమీక్ష చేయవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావుకు మహిళా సంఘాల అధ్వర్యంలో పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కేశవనారాయణ, ఎల్‌డిఎం ప్రేమ్‌కుమార్, ఎంపిడివో ఎలిషాబాబు,యూబిఐ మేనేజర్ ఎనివాస్, హానుమంతరావు, ఏరియా కోఆర్డినేటర్ లక్షణాచారి, ఎపిఎం శ్రీనివాసరెడ్డి, సిసిలులక్ష్మి సోమేశ్వరి, శివకోటేశ్వరరావు, పూర్ణచంద్రరావు,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# విఘ్నాలకు అధిపతి గణపతి

## - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** విఘ్నాలకు అధిపతి గణపతి అని ఆయనకు తొలి పూజ నిర్వహిస్తే ఎలాంటి విఘ్నాలకు కలుగకుండా చేపట్టిన పని విజయవంతమవుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని


వినాయకుని గ్రామోత్సవంలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

ములుకుదురు గ్రామంలో గణపతి నిమజ్జనోత్సవంలో ఆయన పాల్గొని గ్రామోత్సవంలో ట్రాక్టర్‌ను నడిపి భక్తిప్రపత్తులు చాటుకొన్నారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గణపతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతాయన్నారు. కోరిన కోర్కెలు తీర్చే గణపతిని పూజించడం వల్ల మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఇలాంటి ఉత్సవాలను కుల, మతాలకు అతీతంగా జరుపుకోవడం వల్ల మత సామరస్యం వెల్లి విరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకట సుబ్బారావు, కందుల వెంకటేశ్వర్లు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, ఆకుల వెంకటేశ్వరరావు, భవనం వంశీరెడ్డి, ఆకుల రామమోహన్, వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

## - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ధరల నియంత్రణలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలో మంగళవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ఏ మేరకు



బాదుడే బాదుడు కార్యక్రమంలో గ్రామంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, నాయకులు

అందుతున్నాయని వాకబు చేశారు. కొంత మంది తనకు ఫించన్ రావడంలేదని, కొంత మంది తమకు అమ్మఒడి రాలేదని, మరికొందరు రైతు భరోసా నగదు పడడంలేదని, ఇంకొందరు చేయూత రావడం లేదని, కొంత మంది రైతులు ఎరువులు అందడం లేదని ఇలా సమస్యలను నరేంద్రకుమార్ దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన నరేంద్రకుమార్ రానున్న మన ప్రభుత్వంలో అన్ని వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో పాలన కుంటుపడిందన్నారు. రాజధాని నిర్మాణంలో ఒక్క అడుగు కూడా ముందకు వేయలేని పరిస్థితి ఈ ప్రభుత్వ హయాంలోనే ఉందన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి తప్పా ఈ ప్రభుత్వ హయాంలో ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఇప్పటికే ప్రజలు వైకాపాను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు, విద్యావంతుల ఆలోచన చేయాలని రానున్న రోజుల్లో సుపరిపాలన ఇచ్చే టిడిపికి పట్టం కట్టాలని నరేంద్రకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, మాజీ అధ్యక్షుడు బొర్రు రామారావు, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వర్లు, మున్నంగి సుబ్బారెడ్డి, పఠాన్ అహ్మద్‌ఖాన్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొమ్మిదిన వర్సిటీకి వెంకయ్యనాయుడు రాక

**పొన్నూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఈ నెల 9వ తేదీన మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు వస్తున్నారని వర్సిటీ వీసీ, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ డెవలప్‌మెంట్ ఆఫ్ లీడర్‌షిప్ క్వాలిటీస్ అనే అంశంపై ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు. అంతేకాకుండా దేశంలోని యువతకు గల భవిష్యత్ అవకాశాలు, దేశ అభివృద్ధిలో యువత ప్రాముఖ్యత, వారి ప్రమేయం అనే అంశాలపై కూడా మాట్లాడతారని పేర్కొన్నారు. ఆయనతోపాటు కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

# ఘనంగా నిమజ్జనోత్సవం

## -రూ.35వేలు పలికిన లడ్డు -వేలంలో గెలుచుకొన్న వైకాపా నాయకుడు అంబటి

**పొన్నూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** గణపతి బప్పా బోరియా...గణపతి బప్పా బోరియా...జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై...జై జై గణేషా....జై కొడతా గణేషా అంటూ భక్తుల నినాదాలతో స్వర్ణపురి పట్టణ పురవీధులు మార్మోగాయి. పట్టణంలోని భావనగర్ కాలనీలో శ్రీ సిద్ది విఘ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతికి నిమజ్జనోత్సవం నిర్వహించారు. తొలుత స్వామివారికి తయారు చేయించిన 11కిలలో లడ్డుకు వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో పలువురు పాల్గొని లడ్డును చేజిక్కించుకొనేందుకు పోటీ పడ్డారు. వేలం పాట ఆద్యంత ఉత్కంఠగా సాగింది. చివరికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ



నాయకుడు అంబటి వెంకటేశ్వరరావు రూ.35వేలకు లడ్డును వేలం పాటలో పొందారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా తాను ఏదో ఒక ప్రాంతంలో గణతి లడ్డు వేలం పాటలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని పొందుతానన్నారు. వేలం పాటలో పొందిన లడ్డును బంధువులకు, ఆప్తులకు, స్నేహితులకు మహా ప్రసాదంగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. విఘ్నాలకు అధిపతి గణపతి అని, ఆయనకు తొలి పూజ ఘనంగా చేస్తే సంవత్సరం మొత్తం సుఖశాంతులతో గడపవచ్చని తాను నమ్ముతానని చెప్పారు. అందులో భాగంగానే గణపతి లడ్డును వేలంలో గెలుపొందానన్నారు. తద్వారా గణపతి ఆశీస్సులు పొందినట్లుగా భావిస్తున్నాని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు అంటిని సత్కరించారు. గ్రామోత్సం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసే విధంగా సాగింది. కనకతప్పెట్లు, వివిధ రకాల వాయిద్యాలతో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. వివిధ రకాల బాణా సంచా కాలుస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# వైభవంగా వినాయకచవితి నిమజ్జనోత్సవాలు

**కొల్లిపర, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర గౌడపాలెం రామాలయం వద్ద



ఏర్పాటుచేసిన గణనాథునికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టరుపై గణపతిని ఏర్పాటుచేసి భారిఎత్తున ఊరేగింపు నిర్వహించారు.మేళతాళాలతో,డప్పు వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.అదేవిధంగా పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి,మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్నంగి,వల్లభాపురం,తూములూరు,దావులూరు,కొల్లిపర,అత్తోట గ్రామాల్లో వినాయక విగ్రహాలకు గత 7 రోజులుగా పూజలు నిర్వహిస్తున్నారు.పండితులు దంపతుల చేత పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మౌళిక వసతులు కల్పిస్తాం..నిర్మాణాలకు కృషి చేయండి

**కొల్లిపర, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** జగనన్నకాలనీల్లో మౌళిక వసతులు కల్పించబోతున్నామని,కావున లబ్ధిదారులు వెంటనే గృహ


మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ భాస్కరరావు

నిర్మాణాలు చేపట్టేవిధంగా అధికారులు తమ వంతు కృషి చేయాలని హౌసింగ్ ఈఈ భాస్కరరావు అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తి చేసిన గృహాలకు వెంటనే బిల్లులు ఇప్పిస్తామన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు.కార్యక్రమంలో తహాశీల్దార్ నాంచారయ్య,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

# మున్నంగిలో డిజిటల్ లైబ్రరీకి స్థల పరిశీలన

**కొల్లిపర, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మున్నంగిలో డిజిటల్ లైబ్రరీ నిర్మాణానికి రూ.16 లక్షలు నిధులు విడుదల కావటంతో తహాశీల్దార్ నాంచారయ్య మంగళవారం



స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ లైబ్రరీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆళ్ల శివనాగిరెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**పొన్నూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అర్బన్ సిఐ మాతంగి బాబి చెప్పారు. పట్టణంలో పలు చోట్ల రవాణాశాఖ, పోలీసు, మునిసిపల్‌శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. రేపల్లె బస్టాండ్, బాపట్ల బస్టాండ్,



ఐలాండ్ సెంటర్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాహనాలకు జరిమానాలు విధించారు. కొంత మందిపై కేసులు నమోదు చేశారు. రూ.19,500లె జరిమానా రూపంలో వసూలు చేశారు. వాహనదారులకు అవగాహన కల్పించారు. తెనాలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. వాహనాలను రోడ్డు మార్జిన్‌లో నిలుపుకోవాలని సూచించారు. కెపాసిటీకి మించి ప్రయాణీకులను ఎక్కిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆటోలలో పెద్ద ఎత్తున సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తే వారిపై అదనపు కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. ఆటోవాలాలు ఎలాగు పడితే అలాగు వాహనాలను పార్కింగ్ చేయడం, విపరీతమైన సౌండ్ పెట్టి ఇబ్బందులు కలిగిస్తు న్నట్లు తమ దృష్టికి వచ్చిందని, పెద్ద పెద్ద సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసిన ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళికాధికారులు సాంబయ్య, శారద పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమాటి రాజారావు అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి ప్రతి రోజు పూల మాల వేసే కార్యక్రమం మంగళవారానికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజారావు మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం మన దేశంలో అమలులో ఉండడం వల్లే ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. ఆయన రూపొందించిన రిజర్వేషన్ల ద్వారా ఎంతో మంది పేద, బడుగు, బలహీన వర్గాల వారు ఉద్యోగాలు పొంది జీవితాన్ని సుఖమయం చేసుకొన్నారన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని దేశాభివృద్ధి, సమాజాభి వృద్ధికి పాటుపడాలన్నారు. దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని ప్రతి పౌరుడు నైతికాభివృద్ధి సాధించి నప్పుడే దేశాభివృద్ధి అని అంబేద్కర్ సూచించారన్నారు. ఆ దిశగా అడుగులు వేసి ప్రతి పౌరుడు


భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అతిథులు

నైతికాభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని, చేయూతనివ్వాలని రాజారావు కోరారు. జై భీమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంవత్సరం పొడవున ఈకార్యక్రమానికి సహకరించిన పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బొనిగల రాజారావు, ఎద్దు రత్నరాజు, యడ్లవందనం, వేముల నిరీక్షణరాజు, జంగా రాజేష్, చల్లాపల్లి ఆనంద్, తదితరులు ప్రసంగించారు.

# ఆశా కార్యకర్తల పనితీరు సక్రమంగా ఉండాలి

## : డిఎంహెచ్ఓ చంద్రశేఖర్

**పెదకూరపాడు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో ఆశా కార్యకర్తల పనితీరు సక్రమంగా ఉండాలని పల్నాడు జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్ళూరు సామాజిక ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం ఆశ కార్యక్రమం నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ చంద్రశేఖర్

కార్యక్రమంలో డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం సక్రమంగా అందే విధంగా ఆశా కార్యకర్తలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సర్వే నిర్వహించేటప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి సర్వేలు నిర్వహించాలని, అవసరమైతే డాక్టర్లు, ఏఎన్ఎంలు కలిసి ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యం తెలుసుకుంటూ పని చేయాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచితంగా మందులు అందిస్తుందన్నారు. ఈ వర్షాకాలం సీజన్‌లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 75 తాళ్ళూరు సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక, గీతా కళ్యాణ్, సూపర్‌వైజర్ దిలీప్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన మహోత్సవాలు



**పెదకూరపాడు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన పందిళ్ళలో వైభవంగా గత ఆరు రోజులు గ్రామ గ్రామాన ప్రతి వీధిలో వినాయకస్వామిని ఏర్పాటు చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని 75 తాళ్ళూరు రామాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో పండితులు తూములూరి శేషాచలపతి శర్మ, పరుచూరి శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనావలి కార్యక్రమాలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రమాదభరితంగా ప్రయాణాలు

## చోద్యం చూస్తున్న అధికారులు

**కారంపూడి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

అతి వేగం అత్యంత ప్రమాదకరమని రవాణాశాఖాధికారులు ప్రకటనలకే పరిమితమౌతున్నారే తప్ప ఆచరణలో మాత్రం విఫలమయ్యారనే చెప్పవచ్చు. పరిమితిని మించి ప్రయాణీకులను వాహనాలలో ఎక్కించుకోవద్దని తెలిసినా వాహనదారులు మాత్రం ఎక్కువ మంది ప్రయాణీకులను ఎక్కించుకొని అతి వేగంగా వాహనాలను నడుపుతున్నా, రవాణా శాఖాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. రవాణా శాఖాధికారులు ఏనాడూ వాహనాలను తనిఖీలు చేయకపోవటం వలన వాహనదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదభరితంగా ప్రయాణం అని తెలిసినా ప్రయాణీకులు తమ గమ్యాన్ని చేరేందుకు ప్రైవేటు ఆశ్రయించవలసి వస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకొని వాహనదారులు ఇష్టానుసారంగా ప్రయాణీకులతో వాహనాలను నడుపుతున్నారు. మండలంలో ప్రైవేటు వాహనాలు కో కొల్లలుగా ఉన్నా రవాణా శాఖాధికారులు మాత్రం వాహనాలను తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. అధికారులు తమ ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని వారి ద్వారానే వాహనాలకు లైసెన్స్‌లు తదితర కార్యకలాపాలను చేస్తున్నారు. కొందరు వాహనదారులకు లైసెన్సులు లేకున్నా వాహనాలు నడుపుతూ ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా రవాణాశాఖాధికారులు వాహనదారులకు అవగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం

**కారంపూడి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల వృత్తిలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు అవార్డులందాయి. పెద్దకొదమగుండ్ల ప్రాధానోపాధ్యాయుడు శ్రీనివాసరావుకు జిల్లా



ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అందజేసినట్లు శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుడుగా సేవలందించినందుకు అవార్డు అందినట్లు తెలిపారు. పేటసన్నిగండ్ల గ్రామం బిసి కాలనీలోని ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, చింతపల్లి ప్రాధమిక పాఠశాల సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయురాలు ఉషారాణిలకు అవార్డులను అందజేశారు. అవార్డులందుకున్న ఉపాధ్యాయులకు ఇన్‌ఛార్జి ఎంఈఓ నాగయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

# విద్యకు పరిమితి మానవ శిల్పం

## : ఉత్తమ ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు

**విజయపురిసౌత్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఏపిఆర్‌జెసి నాగార్జునసాగర్‌లో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న చందు ఆంజనేయులకు ఉత్తమ ప్రాచార్యులు పురస్కారం 2022 లభించింది. ఈ పురస్కారంను స్టూడెంట్స్ ఫెడరేషన్, జిల్లా యువజన సంఘం, యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్,




ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో ఈ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. ఉత్తమ సంస్థలు, ప్రిన్సిపాల్స్‌ను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాశక్తి అధినేత అంజిరెడ్డి ప్రేమకుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నరసరావుపేటలోని మున్సిపల్ స్టేడియం గెస్ట్‌హౌస్‌లో జరిగింది. ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులకు ఉత్తమ ప్రిన్సిపాల్ పురస్కారం లభించడం పట్ల అధ్యాపకులు శరత్, సరోజిని, వేణుగోపాల్, రంగాచారి, జగదీష్, గోపయ్య, పుల్లయ్య, రాజశేఖర్, సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనునాయక్, దొరస్వామి, మురళి అన్వార్, వెంకటేష్, కోటేశ్వరి, విజయ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# కలెక్టర్‌కు ఇసుక లారీ ఓవర్స్ అసోసియేషన్ వినతి

**నరసరావుపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్‌కు మంగళవారం ఇసుక లారీ ఓనర్స్, వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్




కలెక్టర్ కార్యాలయం వద్ద ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని ఇసుక రీచ్‌లను వెంటనే తెరవాలన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెండు నెలల నుండి ఇసుక రీచ్‌లు మూతపడిపోవడంతో రీచ్‌లో ఉన్న కార్మికులతో ఈ రంగంలో ఉన్నటువంటి కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవన నిర్మాణాలు, ఇతర నిర్మాణ పనులు జరగడం లేదన్నారు. పల్నాడు జిల్లాకు సమీపంలో ఉన్న అమరావతి, తుళ్ళూరు, ఒరుగల్లు ర్యాంప్‌లను తక్షణమే తెరవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఆకలి బాధలను అధికారులు గమనించాలని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# ఈశ్వర్ కళాశాలలో విదేశీ విద్య శిక్షణా తరగతులు

**నరసరావుపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, అర్విన్‌గ్లోబల్ సొల్యూషన్స్ సంయుక్త సహకారంతో జగనన్న విదేశీ విద్య శిక్షణా తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ తరగతుల వలన విదేశీ విద్యను అభ్యసించేందుకు విద్యార్ధులకు అవసరమైన శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్ తెలిపారు. ఆంగ్ల భాషలో నైపుణ్యం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, బాడీ లాంగ్వేజ్, విదేశీ యూనివర్శిటీలు నిర్వహించే ప్రైవేట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్, ఛైర్మన్ షేక్.మీరావలి, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, ముజీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వినతిపత్రం

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్‌కు మంగళవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గుజరాత్‌లో మతోన్మాధ మారణ హోమంలో వందలాది మంది ముస్లిం మహిళలు మృతిచెందారన్నారు. 11 మంది భాను అనే మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారని తెలిపారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా జీవిత ఖైదు పడినవారిని విడిచి పెట్టడం జరిగిందన్నారు. కోర్టులు విధించిన శిక్షలను సంపూర్ణంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. గుజరాత్ ప్రభుత్వం ఈ కేసును పూర్తిగా నీరుగార్చిందని విమర్శించారు. కార్యక్రమంలో వైదన వెంకట్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# గణనాధుని మండపంలో 365 దీపాలతో మహా దీపోత్సవం

**నరసరావుపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలో గణపతి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మండపాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, పూజాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద 6వ రోజు 1108 దానిమ్మ పండ్లతో సహస్ర అష్టోత్తర గణపతి పూజ నిర్వహించారు. అదే విధంగా 365 దీపాలతో మహా దీపోత్సవాన్ని నిర్వహించారు. దీంతో పాటు 7వ రోజున 1108 సీతాఫలాలతో సహస్ర అష్టోత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# వైఎస్సార్ భీమా నగదు రూ.90 వేలు అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** లింగంగుంట్ల సచివాలయం-1 పరిధిలో ఇటీవల మృతిచెందిన వేమవరపు శ్రీనివాసరావు కుటుంబానికి మంగళవారం వైఎస్సార్ భీమా నగదును గ్రామ కార్యదర్శి కె.వి.ఎస్.శివప్రసాద్ అందించారు. సచివాలయంలో మంగళవారం శ్రీనివాసరావు భార్య లక్ష్మి తిరుపతమ్మకు రూ.10 వేలను అందించారు. అదే విధంగా నామినిగా ఉన్న ఆమె ఎకౌంట్‌లో రూ.90 వేలను జమ చేశారు. సాధారణంగా మృతిచెందిన శ్రీనివాసరావుకు వైఎస్సార్ భీమా నిమిత్తం రూ.లక్ష నగదును నామినికి అందించినట్లు కార్యదర్శి శివప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వినీత, కోటేశ్వరి, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పట్టణంలో పర్యటించిన డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని వరవకట్టలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను



కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తామన్నారు. ప్రజలు గడిచిన మూడేళ్ళ కాలంలో ఎక్కడా సంతోషంగా లేరని తెలిపారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధ లేదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అంతా చేతల్లో మాత్రమే ఉంటుందన్నారు. ప్రజలపై మాత్రం భారాలు పెరిగి మోయలేనంతగా మారాయన్నారు. ప్రజల నుండి ప్రభుత్వానికి తీవ్రస్థాయిలో వ్యతిరేకత నెలకొందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా తగిన గుణపాఠాన్ని చెప్తారని డాక్టర్ అరవింద్‌బాబు హెచ్చరించారు. వార్డులో ఉన్నటువంటి స్థానికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అదే విధంగా ఆ ప్రాంతంలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా చూడండి

**నకరికల్లు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా చూడాలని ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి అధికారులకు, సిబ్బందికి సూచించారు. నకరికల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పథకాలు వేగవంతంగా లబ్దిదారులకు అందించాలన్నారు. ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే మండల అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్దిదారులకు సత్వర సేవలే లక్ష్యంగా పని చేయాలని ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి సూచించారు.

# వైకాపా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసింది

**వినుకొండ, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శావల్యాపురం మండలం శానంపూడి గ్రామ సచివాలయ పరిధిలోని ముంద్రువారిపాలెం



గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమె ్మల్యే బొల్లాకు గ్రామస్తులు, మండల నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్ళి మూడేళ్ళగా ప్రభుత్వం ద్వారా చేకూర్చిన పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్ధానాలను నూటికి నూరు శాతం అమలు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వే పనులు పరిశీలన

**వినుకొండ, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** మండలంలోని నరగాయపాలెం, విఠంరాజుపల్లి గ్రామాల్లో జరుగుతున్న భూ రీ సర్వే పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్



మంగళవారం పరిశీలించారు. భూ రీ సర్వేను అధికారులు పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించాలని తగిన సూచనలు తెలియజేశారు. అనంతరం అక్కడి సచివాలయాలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందించే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఆర్డివో శేషిరెడ్డి, తహశీల్ధార్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ దాడుల్లో భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## శ్రీనిధి రైస్ మిల్లు నిర్వాహకులపై కేసు నమోదు - దాదాపు 900 బస్తాల అక్రమ బియ్యం సీజ్

**వినుకొండ, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలకు కడుపు నింపే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూపాయికే కిలో బియ్యం పథకంకు అక్రమార్కులు తూట్లు పొడుస్తూ కోట్లు కొల్లకొడుతున్నారు. వినుకొండలో రేషన్ బియ్యాన్ని వ్యాపారంగా చేసుకొని మిల్లర్లు రెచ్చిపోతున్నారు. మండలంలోని గోనుగుంట్లవారిపాలెం గ్రామంలోని శ్రీనిధి రైస్ మిల్లుపై రాష్ట్ర విజిలెన్ ్స అండ్ ఎన్స్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. అక్రమంగా వాహనాల ద్వారా శ్రీనిధి రైస్ మిల్లుకు ఎఫ్‌సిఐ బియ్యాన్ని తరలిస్తుండగా విజిలెన్ ్స అధికారులు పట్టుకున్నారు. ఈ దాడుల్లో దాదాపు 900 బస్తాల అక్రమ రేషన్ బియాన్ని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. అలాగే అక్రమంగా బియ్యం తరలిస్తున్న మూడు బొలోరో వాహనాలను కూడా సీజ్ చేయడం జరిగింది. రైస్ మిల్లు యజమానిపై కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకన్న బియ్యాన్ని సివిల్ సప్లయ్ గోదాములకు తరలిస్తున్నట్లు విజిలెన్స్ డిఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. పట్టుబడ్డ వాహన డ్రైవర్లను విచారించగా ప్రకాశం జిల్లా త్రిపురాంతకం, కురిచేడు, కుంట తదితర ప్రాంతాల్లోని రేషన్ దుకాణాల నుంచి అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించామని అధికారులు తెలియజేశారు. విజిలెన్స్ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐ లక్ష్మారెడ్డి, తహశీల్ధార్ నాగమల్లేశ్వరరావు, వినుకొండ తహశీల్ధార్ కిరణ్‌కుమార్, సివిల్ సప్లయ్స్ డిప్యూటి తహశీల్ధార్ విద్యాసాగర్ తదతర అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు.



శ్రీనిధి మిల్లులో నిల్వ చేసిన అక్రమ రేషన్ బియ్యం బస్తాలు

# వినుకొండ బీజేపీ ఇన్‌ఛార్జిగా యార్లగడ్డ లెనిన్‌కుమార్‌కు బాధ్యతలు



**వినుకొండ, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌ఛార్జిగా పట్టణానికి చెందిన యార్లగడ్డ లెనిన్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు చిలకలూరిపేటలో జరిగిన జిల్లా బీజేపీ పార్టీ సమావేశంలో యార్లగడ్డ లెనిన్‌కుమార్‌కు వినుకొండ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా బీజేపీ అధిష్టానం నియామకపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ వినుకొండలో బీజేపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు ఇన్‌ఛారి ్జ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోమువీర్రాజుకు, జిల్లా ఇన్‌ఛారి ్జ డాక్టర్ దాసం ఉమామహేశ్వరరాజు, జిల్లా అధ్యక్షులు కర్ణ అమర్ సైదారావు తదితర ముఖ్య నేతలకు కృతజ ్ఞతలు తెలిపారు. పట్టణానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు లెనిన్‌కుమార్‌కు అభినందనలు చెప్పారు.

# రవీంద్ర స్కూల్ సుభానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**వినుకొండ, సెప్టెంబర్6, ప్రభాతవార్త:** పట్టణంలోని రవీంద్ర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎం సుభాని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. నర్సరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలు నందు జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా ఉపాధ్యాయులు సుభాని ఈ అవార్డును స్వీకరించారు. అనంతరం శాలువా, పూలమాలలతో సుభానిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రైవేటు స్కూల్స్‌కు చెందిన డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు సుభానికి అభినందనలు తెలిపారు.



# క్రోసూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రతిష్ట కి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు

**క్రోసూరు సెప్టెంబర్ 6 ప్రభాత వార్త :** సోమవారం టీచర్స్ డే సందర్భంగా క్రోసూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రతిష్టకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులు మీదుగా విజయవాడలో అందుకున్నారు. గతంలో ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మోడల్ స్కూల్ లో పనిచేసిన ప్రతిష్ట క్రోసూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రతిష్ట మాట్లాడుతూ సెప్టెంబర్ 5 న దేశ వ్యాప్తంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నామని విద్యార్థి భవిష్యత్తు తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయులే అని ఉపాధ్యాయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుంటారని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

### : కమీషనర్‌ను కోరిన ఎమ్మెల్సీలక్ష్మణ్‌రావు

**చిలకలూరిపేట, సెప్టెంబరు6,ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపల్ ఉపాధ్యయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు కెయస్ లక్ష్మణ్‌రావు కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట యుటియఫ్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార ం కోసం ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమాన్ని




**మున్సిపల్ కమీషర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయ యంయల్‌సి కెయస్ లక్ష్మణ్‌రావు**

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనమండలి సబ్యుడు కెయస్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో కలిపినందున వారి సర్వీస్ రిజిష్టర్లను ఇప్పటివరకు అప్‌డేట్‌చేసి పంపించాలని అన్నారు. ఇంక్రిమెంట్లు, ఫే ఫిక్సే షన్లు, సెలవుల మంజూరు, డిఎ, ఎరియర్ బిల్లులు చెల్లించకుండా చిలకలూరిపేట మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని యూనియన్ నాయకులు చెప్తున్నారని, వీటన్నింటిని వెంటనే పరిష్కరించాలని కమీషనర్‌ను లక్ష్ మణ్‌రావు కోరారు. అందరూ ఉపాధ్యాయుల సంతకాలతో పియఫ్ ఖాతాలలోని నిల్వలను చెల్లించాలని కమీషనర్‌కు ఇచ్చిన వినతిప త్రంలో యూటియఫ్ నాయకులు పేర్కొన్నారు. జిఐసి ఎపిజియల్ఐ, అదనపు విద్యార్హతలు, డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు యస్ఆర్‌లో నమోదుచేయాలని అదేవిధంగా పెండింగ్ ఇయల్‌ను నమోదు చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం నాయకులతో కలసి కమీషనర్‌ను ఛాంబర్‌లో కలసి సమస్యలపై చర్చించారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో యూటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెయస్‌యస్ ప్రసాద్, పల్నాడుజిల్లా గౌరవ అధ్యక్షుడు కె శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు వి ప్రేమ్‌కుమార్ ప్రధాన కార్యదర్శి జి విజయసారది, మున్సిపల్ రాష్ట్ర సబ్‌కమిటి సభ్యుడు, కె తిరుపతిస్వామి, పట్టణ అధ్యక్షురాలు కె అరుణ, స్దానిక నాయకులు పార్దసారధి, కృష్ణబాబు, వై పద్మావతి, వై చిట్టిబాబు, కె అఖిలాండేశ్వరి, సిహెచ్ అనంతలక్ష్మీ, కే ఆదిలక్ష్మీ, జి ఆదిలక్ష్మీ, సిహెచ్ చెన్నకేశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చిలకలూరిపేట, సెప్టెంబరు6,ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ గోవిందరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 10వ వార్డులో



**10వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు**

ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డేంగ్యూవ్యాధి, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. దోమల నియంత్రణలో భాగంగా యంటీలార్వా కార్యచరణ, నీరునిల్వ ఉన్న ప్రాంతంలో ఆయిల్‌బాల్స్‌ను తక్షణమే వేయించాలని పారిశుధ్య అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఆటోలయందు తడి, పోడి, హానికరమైన చెత్తను వేరుచేసి అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాదెండ్లలో శుభోదయ మండలసమాఖ్య సమావేశం

**నాదెండ్ల, సెప్టెంబరు6, ప్రభాతవార్త** మండలంలోని నాదెండ్ల గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్ద, శుభోదయమండల సమాఖ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సమావేశానికి వెలుగు ఎపియం భరత్ అధ్యక్షత వహించారు.




ముఖ్య అతిధిగా ప్రాజెక్ట్ డైరక్టర్ బాలూనాయక్ పాల్గొని ప్రసంగిస్తూ రుణాలపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, యంపిపి తలతోటి రాణి, యంపిడిఓ జాకీర్‌హుస్సేన్, బిపియం హనుమానాయక్, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్.ఇన్నర్‌వీల్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**చిలకలూరిపేట, సెప్టెంబరు6,ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరీక్లబ్, ఇన్నర్‌వీల్ క్లబ్, పండరీపురం రోటరీక్లబ్, ఆర్‌వియస్‌సివియస్ హైస్కూల్‌లో సోమవారం సాయంత్రం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ఉపాధ్యాయులకు ఘన సత్కారం చేశారు. చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మండలాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు దావులూరి పద్మావతి, మానుకొండ స్నేహలతారెడ్డి, గుంటు శ్రీనివాసరావు, గుబ్బా వెంకటరమణారావు, బొప్పూడి వెంకటేశ్వర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని






పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ గవర్నర్ జాష్టి రంగా రావు, క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరావు, కోశాధికారి గోగినేని నాగేశ్వరరావు, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు నల్లపాటి రాజ్యలక్ష్మీ, కార్యదర్శి నార్నె జయలక్ష్మీ, క్లబ్ డైరక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు పోతినేని పద్మావతి వైద్య శిబిరాల నిర్వహణకోసం రూ 50వేల విలువచేసే మందులను అందచేశారు. పండరీపురం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నలుగురు ఉపాధ్యాయులను క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ రాఘవయ్య, క్లబ్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరక్టర్ మాదినేని లింగయ్యచౌదరి, లంకా ఆదిరెడ్డి, కాజా వెంకటలక్ష్మీనారాయణ, దివ్వెల సుబ్రహ్మణ్యం, ఎ దాసునాయన, అలంగార్ మోహన్, సి ప్రభాకర్‌రెడ్డి, ధూళిపాల వెంకట్రావ్, చేబ్రోలు మస్తాన్‌రావు, గల్లా సాంబశివరావు, కెయస్‌ఆర్‌హెచ్ ప్రసాద్, బి చెంచుపున్నయ్య, భాస్కర్‌రెడ్డి, కొల్లా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. ఆర్‌వియస్ సివియస్ హైస్కూల్‌లో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, సహయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పలపాటి వెంకటేశ్వరరావులు సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు టి సుధాకర హరిప్రసాద్, వి హనుమాయమ్మ, జి జయసుధ, సిహెచ్ అరుణకుమారి, వై ప్రేమలీల, వి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ

**యడ్లపాడు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

యడ్లపాడు మండల విద్యాశాఖాధికారిగా అబ్బరాజు శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రకాశం జిల్లా బల్లికురవ మండల పరిధిలోని అంబడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించుతూ పదోన్నతిపై యడ్లపాడు రావటం జరిగింది. ఇక్కడి గత ఎంఈవో పిల్లి డేవిడ్ రత్నం అకాల మృతితో గడచిన ఏడాదిన్నర కాలంగా నాదెండ్ల మండల ఎంఈవో ఐ అంజనేయులు ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహించారు. మంగళవారం అంజనేయులు, శ్రీనివాసరావుకు ఎంఈవో బాధ్యతలను అప్పగించటం జరిగింది. ఈయన గత 1999-2000కాలంలో యడ్లపాడు ఎంఈవో విధులు నిర్వహించిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అయనకు అభినందనలు తెలియజేసారు.



## రూ.2కోట్ల కరెన్సీతో ధనలక్ష్మీ అలంకారంలో గణపతి

**మంగళగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

మంగళగిరి మెయిన్ బజార్లో వినాయక చవితిని పురస్కరించుకొని వ్యాపారస్తులు,ఎస్‌బిఐ యూత్,ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని రెండు కోట్ల రూపాయల కరెనీ స నోట్లతో ధనలక్ష్మీగా అలంకరించారు.గత 15సంవత్సరాల నుంచి మెయిన్ బజారో ్ల ప్రతి ఏడాది చవితికి వినాయకుడ్ని ఏర్పాటుచేసి ఉత్సవాలు చేయడం



జరుగుతుందని,ఉత్సవాల్లో వ్యాపారస్తుల సహాకారంతో ప్రత్యేకంగా ధనలక్ష్మీ అలంకారం చేయడం జరిగిందని నిర్వాహకులు సంకా బాలాజీ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఏడాది 5లక్షల రూపాయలు కరెన్సీ నోట్లతో ధనలక్ష్మీ అలంకారం ప్రారంభించి,నేడు 16వ సంవత్సరం రెండు కోట్ల రూపాయల కరెన్సీ నోట్లతో స్వామివారిని అలంకరిస్తున్నట్లు ఆయన చెప్పారు.మంగళగిరి పరిసర ప్రాంతాల్లోని భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,వైసీపీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు,తదితరులు రెండు కోట్ల రూపాయల కరెనీ స నోట్లతో ధనలక్ష్మీ అలంకారంలో గణపతిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.నిర్వాహకులు సంకా బాలాజీ గుప్తా ఎమ్మెల్యే ఆరే ్క,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తదితరులను ఘనంగా సత్కరించారు.

## 'విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయుల బాటలు'

**గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తారని కేర్ నర్సింగ్ కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ సయ్యద్ రసూల్ పేర్కొన్నారు.పొత్తూరులోని కేర్ డెంటల్




**మాట్లాడుతున్న కేర్ సంస్థల చైర్మన్ డాక్టర్ రసూల్**

కాలేజీలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.డాక్టర్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు.చదువు ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపివారిలో జ్ఞానజ్యోతులు వెలిగించే ఉపాధ్యాయలు దైవంతో సమానమన్నారు.తొలుత ఉపాధ్యాయులను కళాశాల యాజమాన్యం,విద్యార్థులు సత్కరించారు.కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ముజాహిద్ ఆలీ డైరెక్టర్ స మోహిద్దీన్,సమీన జబీన్,జీనతార బేగమ్,కేర్ డెంటల కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాకీర్ హుస్సేన్,కేర్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ధనలక్ష్మీ,వైస్ ప్రిన్సిపాల్ శాంతకుమారి ,డాక్టర్ కళ్యాణ్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'హిందూ ఫార్మశీ'లో ఉపాధ్యాయ దినోత్సవం

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ



వేడుకలు ఘనంగా సెప్టెంబర్ 5న జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.సమావేశానికి కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు అధ్యక్షత వహించి కళాశాల ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఏపిటిఐ ప్రెసిడెంట్,ఎఎస్‌ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ,గౌరవఅతిథిగా విచ్చేసిన కళాశాల హానరరీ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తిని సాదరంగా స్వాగతించారు.డాక్టర్ మన్నవ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితచరిత్రను తాను నిర్వహించిన వివిధ పదవులను సాధించిన విజయాలను గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కళాశాల యాజమాన్యం అధ్యాపకులు ముఖ్యఅతిథిని,గౌరవాతిథిని దుశ్శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ వి.సీతారామయ్య,ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ ఆర్ గోవిందరాజన్ పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలి

**పెదనందిపాడు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి,కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మంగళవారం ఆశా డే సందర్భంగా పెదనందిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సమావేశంలో చట్టబద్దమైన సౌకర్యాలు కల్పించాలని ఈనెల 15వ తేదిన జిల్లా కలెక్టరేట్ వద్ద ధరా ్న జరుగుతుందని సిఐటియు జిల్లా నాయకులు తెలిపారు.ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు భవాని అధ్యక్షత వహించారు.నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని,పనిభారం తగ్గించి సంబంధంలేని పనులు చేయించరాదని అన్నారు.ప్రభుత్వ సెలవులు,మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు.స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని 44వ కార్మిక మహాసభ సూచించినప్పటికీ అమలు చేయడం లేదన్నారు.పోరాటాల దా ్వరానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.అనంతరం నినాదలు చేశారు.పెదనందిపాడు ఆశా వర్కర్ల యూనియన్ నూతన కమిటీకి అధ్యక్ష కార్యదర్శులుగా సరళ,మాధురి,సరిత, వడ్డే రాణి,జ్యోతి,దుర్గ భవాని పదిమందితో కమిటీని నియమించిందని తెలిపారు.

## 'భావితరానికి ఆదర్శం ఉపాధ్యాయులే'

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబీదా షరీఫ్ పేర్కొన్నారు.స్థానిక పొన్నూరు రోడ్డులోని మిలత్ ఇంగ్లీషు మీడియం సూ ్కల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.షరీఫ్ మాట్లాడుతూ స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ చిన్నతనం నుండే క్రమశిక్షణ పట్టుదలతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయ వృత్తిలో




చేరి ఎందరో విద్యార్థులకు తన బోధనలు,పరిశోధనల ద్వారా విజ్ఞానాన్ని అందిస్తూ అంచెలంచెలుగా ఎదిగి భారతదేశానికి తొలి ఉపరాష్ట్రపతిగా తదుపరి దేశానికి రెండో రాష్ట్రపతిగా సేవలందించారన్నారు. వైసీపీ నాయకులు మహ్మద్ షరీఫ్,స్కూల్ ప్రెసిడెంట్ అజీమున్నిసా,ప్రిన్సిపల్ రోషన్ జమీర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌ల సంఘాధ్యక్షుడిగా దాసరి పద్మారావు

**పెదనందిపాడు, సెపె ్టంబర్ 6, ప్రభాతవార్త :** పెదనందిపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి హెప్సిబా,వైస్ ఎంపిపిలు ఖాశీం బి,కమ్మ సాంబశివరావు నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దాసరి పద్మారావును ఘనంగా సన్మానించారు.వైసీపీకి సంబంధించిన పదవులు అన్ని రద్దుచేసింది ఇప్పుడు అందరి పదవులు మాజీయేనని చెరుకూరి



సాంబశివరావు తెలిపారు.వైసీపీలో ఉన్న ప్రతి వ్యక్తి పార్టీ కోసం పనిచేస్తూ ప్రజాబలాన్ని పెంచాలని పెదనందిపాడు మండలం ఒకప్పుడు టిడిపి కంచుకోటగా ఉండేది ప్రస్తుతం పెదనందిపాడు వైసీపీకి కంచుకోటగా మారిందని దీనికి మించి పనిచేసి అందర్ని కలుపుకొని పోవాలని షేక్ ఖాశీంపీరాకు సూచనలు సలహాలు జరపాలని జంపని సంజీవరావు తెలిపారు.పెదనందిపాడు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు అందరూ కలసి నూతనంగా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దాసరి పద్మారావును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మాకొద్దు ఈ రైల్వే లైన్లు

### : రైతు సంఘాల ఆందోళన

**మైలవరం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

విజయవాడు టు నాగపూర్ రైల్వేలైన్ కోసం కొన్ని వందల ఎకరాల భూమిని కాజేయడాన్ని నిరసిస్తూ మైలవరంలోని ఎస్.వి.ఎస్.కళ్యాణ మండపం నందు మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో మాకొద్దు ఈ రైల్వేలైన్ రైతుల ఆందోళన సభ జరిగింది. ఈ సభకు రైతు సంఘం నాయకులు వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా, సిపిఐ, సిపిఎం, వైసిపి, టిడిపిల రైతు సంఘాల నాయకులు, పంట కోల్పోతున్న వివిధ గ్రామాల రైతులు హాజరయ్యారు. ఏపి రైతు సంఘం నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ వందల ఎకరాల భూములు రైల్వేలైన్ పేరిట కోల్పోతున్న రైతులకు అండగా ఉంటామన్నారు. ఈ రైల్వేలైన్ బడా పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడేలా ఉందని విమర్శించారు. సిపిఐ మైలవరం మండల సహాయ కార్యదర్శి బుద్దవరపు వెంకట్రావు మాట్లాడుతూ రైల్వే లైను నిర్మించటం హర్షించదగ్గ విషయమే గానీ, రైతుల నోరు కొట్టే విధంగా రైల్వేలైను నిర్మించి అదానీ, అంబానీలకు ఉపయోగపడే విధంగా ఉండటం సరికాదన్నారు. రైతులకు సిపిఐ పార్టీ రైతు సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ నాయకులు పి.వి.ఆంజనేయులు, నాయకులు కుమార్‌రెడ్డి, గోగులమూడి సాంబరెడ్డి, నాగులూరు అజాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆది వినాయకస్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి

### : ఎమ్మెల్యే డిఎన్ఆర్

**ముదినేపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

శ్రీ ఆది వినాయకస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ముదినేపల్లి మండలంలోని చిగురుకోట గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ ఆది వినాయకస్వామి వార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, కోమటి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధనలో దూలం నాగేశ్వరరావు పాల్గొని వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ షణ్ముఖ సాయి, ఎంపిడిఓ మల్లేశ్వరీ, జడ్‌పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొ ్రేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎంపిటిసి పేరం నాగలక్ష్మీ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మూతపడ్డ పశువైద్యశాలను తెరిపించండి

**చాట్రాయి,సెప్టెంబరు6,ప్రభాతవార్త** మండలంలోని చనుబండ గ్రామంలో ఉన్న పశువైద్యశాల మూతపడి నెలరోజులు అవుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఏలూరు జిల్లా తెలుగురైతు ప్రధానకార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పందన కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌కు 50 సంతకాలతో కూడిన వినతిపత్రం అందచేశారు. పశువుల డాక్టర్ లేకపోవటం వల్ల పశుపోషకులు నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డాక్టర్‌ను నియమించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. గతంలో పనిచేసిన పశు వైద్యాధికారి బదిలీపై వెళ్లారని కొత్తవారిని నియమించకపోవటం విడ్డూరంగా ఉందని చెప్పారు. అమూల్ పాలు పేరుతో పాల ఉత్పత్తిని పెంపొందించాలని విస్తృత ప్రచారం చేసే ప్రభుత్వం పశువైద్యశాలలు మూతపడుతున్న విషయం తెలుసుకోకపోవటం శోచనీయమన్నారు. పాడి పశువులకు ఎమైనా జబ్బులు వస్తే నానా ఇబ్బందులుపడుతున్నారని దీనిపై ఉన్నతాదికారులు దృష్టిపెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రయంలో పర్సా శ్రీనివాసరావు గవర వేంకటేశ్వరరావు , తేనేటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యం లోపిస్తే అభివృద్ధి సాధ్యంకాదు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ప్రజారోగ్యమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధేశించుకున్న పథకాలు ప్రజల భాగస్వామ్యంతోనే సత్ఫలితాలను ఇస్తాయని కర్లపాటి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ట్రస్టు కార్యాలయానికి విచ్చేసిన జల్ జీవన్ మిషన్ సిబ్బందికి శ్రీనివాసరావు పలు సూచనలిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యం కోసం చేపట్టిన జల్ జీవన్ మిషన్ నిర్వహణలో ఆచరించాల్సి పలు అంశాల గురించి అవగాహన కలిగించారు. పిఆర్ఏ టెక్నిక్స్‌ను విశదీకరించారు. జిల్లాలో జగ్గయ్యపేట నియోజకవర్గం తొలిస్ధానంలో నిలిచేలా కృషిచెయ్యాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జల్ జీవన్ మిషన్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ హార్ట్ సంస్థ సిబ్బంది లక్షి ్మ, లక్షీ ్మనారాయణ, ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాలు భారీగా అన్నదానాలు

**చాట్రాయి,సెప్టెంబరు6,ప్రభాతవార్త**

వినాయకచవితి సందర్భంగా నవరాత్రులు చేసేందుకు విగ్రహాలను ఏర్పాటు చేయగా నిమజ్జనం కార్యక్రమాలు పలు గ్రామాలలో భారీగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు గ్రామాలలో వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బూరుగుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద భారీగా అన్నదానం నిర్వహించగా మాజీ జడ్.పి.టి.సి. సభ్యులు దేశిరెడ్డి రాఘవరెడ్డి, మాజీ ఎం.పి.పి. దేశిరెడ్డి హైమావతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశిరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని దేవుడి ప్రత్యేక పూజలు నిర్వహించటంతోపాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టటం ఎంతోమేలని అన్నారు. అదేవిధంగా ఆరుగొలనుపేటలో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వినాయక నవరాత్రుల కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో పలు గ్రామాలలో ఇదేవిధంగా అన్నదాన కార్యక్రమాలు నిమజ్జనాలు చేయగా కోలాటాలు, భజనలతో స్వామివారిని నిమజ్జనం చేశారు.

## రోడ్డు విస్తరణతో జీవనోపాధి కోల్పోతున్న చిరువ్యాపారులు నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి సిపిఎం వినతి

**పిడుగురాళ్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** పిడుగురాళ్లపట్టణంలో రోడ్ల విస్తరణలో భాగంగా రోడ్డు చిరువ్యాపారులు జీవనోపాధి కోల్పోతున్నారని వారికి నష్టపరిహారం ఇచ్చేందుకు అందరికీ న్యాయం చేయాలని కోరుతూ స్థానిక సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని కలిశారు.. రోడ్లపై బీడీ బంకులు, ఇతర చిన్నబండ్లు



పెట్టుకుని జీవనాన్ని సాగిస్తున్న చిరువ్యాపారులు జీవనోపాధి కోల్పోయారని ఈమేరకు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.. కార్యక్రమలో సిపిఎం ప్రతినిధి బృందంలో నాయకులు ఏపూరి గోపాలరావు, టి.శ్రీను. టి.నాగేశ్వరరావు, వై.పాపారావు, భాస్కరరావు, కరిముల్లా ఉన్నారు.

